

మీ జీకే.. ఓకేనా?

# కరెంట్ మీటర్

**1** భారత సైన్యానికి చెందిన వైద్య సేవల విభాగానికి డైరెక్టర్ జనరల్‌గా నియమితురాలైన తొలి మహిళగా ఎవరు వార్తల్లో నిలిచారు?

**2** భారత క్రికెట్ జట్టు 1983లో తొలిసారిగా వన్‌డే వరల్డ్ కప్ గెలుచుకుంది. ఆ జట్టులో ఆడిన ఆటగాడు జూలై 31న మరణించారు. టీమ్ ఇండియా కోచ్‌గాను పనిచేసిన ఆ ప్రముఖ క్రికెటర్ ఎవరు?

**3** భోపాల్ గ్యాస్ ఇతివృత్తం ఆధారంగా తెరకెక్కిన ఓ వెబ్‌సిరీస్ ఇటీవల స్క్రీన్ రైటర్స్ అసోసియేషన్ అవార్డ్స్‌లో 'ఉత్తమ డైలాగ్' పురస్కారం గెలుచుకుంది. దాని పేరేంటి?

**4** పారిస్‌లో జరుగుతున్న ఒలింపిక్స్ క్రీడల్లో మనుభాకర్ షూటింగ్ రెండు కాంస్యాలు సాధించి రికార్డు సాధించింది. భారత్‌కు మూడో కాంస్య పతకం కూడా షూటింగ్‌లోనే వచ్చింది. దాన్ని ఎవరు సాధించారు?

**5** భారత్ పొరుగుదేశం బంగ్లాదేశ్‌లో అనూహ్య పరిణామాల నేపథ్యంలో ప్రధానమంత్రి షేక్ హసీనా రాజీనామా చేసి ప్రవాసం వెళ్లాల్సి వచ్చింది. ఆమె స్థానంలో ఆ దేశంలో ఎవరి నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైంది?

**6** ఆగస్టు 5న మధ్యప్రదేశ్‌లో 1500 మంది ఒకే సమయంలో డమరుకాలు వాయించిన సంఘటన చోటు చేసుకుంది. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్న ఈ కార్యక్రమానికి ఏ నగరం వేదికగా నిలిచింది?

**7** కేరళ రాష్ట్రంలోని వయనాడ్‌ను వరదలు ముంచెత్తాయి. ఈ విపత్కర పరిస్థితుల్లో సహాయ కార్యక్రమాల కోసం స్థానికంగా ఓ నదిపై సైన్యం బెయిలీ బ్రిడ్జిని నిర్మించింది. ఇందులో కీలకపాత్ర పోషించి వార్తల్లో నిలిచిన అధికారి ఎవరు?

**8** యాభై ఏండ్ల కింద 'తిరమిసు' పేరుతో ఓ వంటకానికి ఓ సుప్రసిద్ధ చెఫ్ ఊపిరిపోశారు. పేస్ట్రీల తయారీలో ప్రసిద్ధుడైన ఇటలీకి చెందిన ఆ వంటల నిపుణుడు జూలై 28న కన్నుమూశారు. ఆయన ఎవరు?

**9** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి భారత వ్యోమగాములను తీసుకువెళ్లడానికి ఇండో–యూఎస్ (భారత్–అమెరికా) మిషన్ చేపట్టనున్నారు. దీనికోసం భారత్ తరపున అంతరిక్ష కేంద్రానికి ఎవరు వెళ్లనున్నారు?

**10** దాదాపు 300 తెలుగు చిత్రాల్లో వివిధ సందర్భాలు, పాటల్లో గోదావరి నేపథ్యంలో అలరించిన ఓ 150 ఏండ్ల చెట్టు ఇటీవల కూలిపోయింది. కొవ్వూరు సమీపంలో ఉన్న ఈ చెట్టు ఏ జాతికి చెందింది?



## జవాబులు

1. లెఫ్టినెంట్ జనరల్ సాధన సక్సేనా నాయర్
2. అంశుమాన్ గైక్వాడ్
3. ద రైల్వే మెన్
4. స్వప్నిల్ కుశాలే
5. సైన్యాధిపతి జనరల్ వకార్ ఉజ్ జమాన్
6. ఉజ్జయినిలో మహాకాళేశ్వర ఆలయ పరిసరాల్లో
7. సీతా అశోక్ షెల్కే
8. రాబర్టో ''లోలి'' లింగ్వానొటొ (ఫాదర్ ఆఫ్ తిరమిసుగా ప్రసిద్ధుడు. లీ బెచెరీ వ్యవస్థాపకుడు)
9. గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా (ఏదైనా కారణం చేత ఈయన వెళ్లకపోతే గ్రూప్ కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్ వెళ్తారు)
10. నిద్ర గన్నేరు